

28న ఉద్యోగ అవకాశాలపై సదస్సు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: హెచ్‌సిఎల్ టెక్‌బి సంస్థ ద్వారా ఉద్యోగావకాశాలకు సంబంధించి నిర్వహించే అవగాహన సదస్సుకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఎక్కువ మంది వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న (బుధవారం) ఉదయం 10గంటలకు చిత్తూరు పట్టణంలోని నాగయ్య కళాక్షేత్రంలో హెచ్‌సిఎల్ టెక్‌బి సంస్థ ద్వారా ఉద్యోగావకాశాలకు సంబంధించి నిర్వహించే అవగాహన సదస్సుకు ఎక్కువ మంది యువత హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ, డిఆర్‌డిఎ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్‌సిఎల్ టెక్‌బి ద్వారా మన జిల్లాలోని ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. దీనిపై విస్తతస్థాయిలో ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో ..

'జగనన్న సురక్ష'

- 11 రకాల సర్టిఫికెట్లు ఉచితం
- ఇంటింటా సర్వే



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అర్హత ఉండీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందకుండా ఏ ఒక్కరూ మిగిలిపోకూడదని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పేరిట ఇంటింటా సర్వేను రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం లాంఛనంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలో శనివారం నుండీ ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అధికారులు, వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి ఏకారణంగా చేతనైనా లబ్ధి పొందకుంటే అక్కడిక్కడే సామాజిక కుల, ఆదాయ, ఇతర 11 సర్టిఫికెట్లు ఉచితంగా జారీ చేస్తున్నారు.

ఇందు కోసం నియోజవర్గాల వారీగా జిల్లాస్థాయి అధికార్లను ప్రత్యేక అధికార్లుగా నియమించారు. జిల్లాలో నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారు. నియోజకవర్గం వారీగా జగనన్న సురక్ష ప్రత్యేక అధికారులు వీరే..

పలమనేరు- గోవర్ధన్ రెడ్డి డిడి గ్రౌండ్ వాటర్, నగరి- మురళీకష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి, పుంగనూరు- మధుసూదన్ రెడ్డి జిల్లా ఉద్యానశాఖ అధికారి, జీడీ నెల్లూరు- సుబ్రహ్మణ్యం ఈడీ బిసి కార్పొరేషన్, కుప్పం చిన్నారెడ్డి మైనారిటీ సంక్షేమాధికారి, పూతలపట్టు- నరసింహులు, ఈడీ ఎస్‌సి కార్పొరేషన్, చిత్తూరు-రవి కుమార్ రెడ్డి, డిడి ఫిషరీస్

నేటి నుంచి ఇంటింటి సర్వే..

వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కూడిన టీమ్ వారం, పది రోజుల పాటు ప్రతి ఇంటినీ సందర్శిస్తారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే గుర్తించి సమస్య పరిష్కారానికి కావలసిన పత్రాలను సేకరిస్తారు. ఎవరికైనా కుల, ఆదాయ, జనన మొదలైన సర్టిఫికెట్లు అవసరమైతే వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను తీసుకుని అవసరమైన దరఖాస్తులను దగ్గరుండి వారికి తోడుగా ఉంటూ పూర్తి చేస్తారు.

టోకెన్ల జారీ...

సచివాలయానికి వెళ్లి ఆ పత్రాలను సమర్పించి, టోకెన్ నెంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకొని, ఆ టోకెన్ కూడా ఆ వాలంటీర్లతో కూడిన టీమ్ తీసుకెళ్లి వారి ఇంటి వద్దే ఇస్తుంది.. ఏ తేదీన ఆ గ్రామంలో మండలస్థాయి అధికారులు క్యాంపు నిర్వహిస్తారో తెలియజేస్తారు. క్యాంపు జరిగే రోజు దగ్గరుండి క్యాంపు వద్దకు తీసుకెళ్తారు. సమస్య పరిష్కారమయ్యేలా వారికి తోడుగా ఉంటారు..

1వ తేదీ నుంచి క్యాంపుల నిర్వహణ

మండల స్థాయి అధికారులైన తహశీల్దార్, ఈవో పీఆర్డీ ఒక టీమ్‌గా, ఎంపీడీవో, డిప్యూటీ తహశీల్దార్ రెండో టీమ్‌గా ఏర్పడి సచివాలయంలో ఒక రోజు పూర్తిగా గడిపేలా జులై 1 నుండి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి అక్కడికక్కడే పథకాల సమస్యలను పరిష్కరించడంతో పాటు సర్వీసు ఫీజు లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లను అందిస్తారు.

సర్వీస్ ఫీజు లేకుండా సర్టిఫికెట్ల జారీ

జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధవీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఆధార్‌కు ఫోన్‌నెంబర్ అనుసంధానం, సిసిఆర్‌సి కార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా జారీతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా అందించనున్న జగనన్న ప్రభుత్వం.

నెల రోజుల పాటు కార్యక్రమాలు

జులై 1 నుండి నెలరోజుల పాటు జిల్లాలో ఈ కార్యక్రమం 504 గ్రామ సచివాలయాలు, 108 వార్డు సచివాలయాల పరిధిలో జిల్లా వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణ ఉంటుంది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొంటారు. జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షణ చేయగా ఇతర అధికారుల ద్వారా అన్ని క్యాంపుల తనిఖీ చేశారు. ఈకార్యక్రమం పురోగతిపై రోజువారీ సమీక్ష నిర్వహించనున్న జిల్లా కలెక్టర్లు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు పురోగతిపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తారు.

1902 హెల్ప్‌డెస్క్

వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సమస్యల పరిష్కారం కొరకు ఇండ్లను సందర్శించినప్పుడు వారు ఇంటివద్ద లేక పోయినప్పటికీ వారికి

ఉచితంగా పొందనున్న ధ్రువపత్రాలు

1) ఆదాయ ధ్రువీకరణ పత్రం
2) డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్
3) ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు)
4) మరణ ధ్రువీకరణ పత్రం
5) మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్
6) కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన
7) ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు
8) ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్
9) కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ)
10) వివాహ ధ్రువీకరణ పత్రాలు

అందజేయడం జరుగుతుంది

క్యాంపు జరిగే రోజు నేరుగా క్యాంపు వద్దకు వెళ్లినట్లయితే వాలంటీర్లతో కూడిన ఈ టీమ్ మీకు 1902 హెల్ప్‌డెస్క్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తారు. ఏ గ్రామంలో.. సచివాలయ పరిధిలో ఏరోజు ఈ కార్యక్రమం జరుగుతున్నది టోల్ నంబర్ 1902కి కాల్ చేసి తెలుసుకోవచ్చు.

రొంపిచెర్ల: మండలంలో గానుగాచింత గ్రామ సచివాలయంలో ఎంపీడీవో రాజేంద్ర ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకం సర్వే చేయడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్స్ ఉచితంగా అందజేస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి బిడిఎస్ రెడ్డి, సచివాలయ కన్వీనర్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్ పురంలో..

ఎస్ఆర్ పురం: మండల ప్రత్యేక అధికారైన జిల్లా మైన్స్ అండ్ జియాలజీ ప్రసాద్ ఆధ్వర్యంలో తహశీల్దార్ లోకనాథ్, ఎంపిడిఓ కృష్ణయ్య, మండల ప్రత్యేక అధికారి ప్రసాదత్‌తో పాటు సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులుతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కొత్తపల్లి మిట్టలో నిర్వహించారు.

పలమనేరు: జగనన్న సురక్ష కార్యక్రంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కాకతోపు వార్డు సచివాలయంలో ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక సాఫ్ట్వేర్‌లో ప్రజల నుండి రిక్వెస్ట్‌లను నమోదు చేసుకుని టోకెన్లు జనరేట్ చేసే కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా

30న డీఈ ఆఫీసు ఎదుట ధర్నా

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై పెంచిన విద్యుత్ ఛార్జీలకు, ట్రూ ఆఫ్ చార్జీలకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన గాంధీ రోడ్‌లోని ఏపిఎస్ డిసిఎల్ డీఈ కార్యాలయం వద్ద అఖిలపక్షం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూ ఆఫ్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా శనివారం సిపిఐ, సిపిఎం పార్టీల నాయకత్వంలో అఖిలపక్షం పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్టీయూ కార్యాలయంలో వివి.గోపీనాథ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి యశ్వంత్, జిల్లా నాయకులు చందు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు లోకేష్, పరదేశి, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కే.అశోక్ కుమార్, లోకనాథం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం నాయకులు రాణి, విక్టోరియా మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో విద్యుత్ ఛార్జీలో పెన్షన్ ప్రజలపైన భారాన్ని మోపమని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల కాలంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని ధ్వజమెత్తారు. అంతే కాకుండా 2019 నుండి నేటివరకు సర్దుబాటు ఛార్జీల పేరుతో అదనపు ఛార్జీలను వసూలు చేస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజలను దగా చేస్తు ప్రజల్ని మోసం చేయడం దుర్మార్గమన్నారు. ఉన్న మీటర్లు చాలదని స్మార్ట్‌మీటర్ల పేరుతో ఐదు కోట్ల మంది ప్రజల్ని మోసం చేయడానికి కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ట్రూఆఫ్ చార్జీలను రద్దు చేయాలని, ఇంటింటికి స్మార్ట్ మీటర్లను పెట్టడాన్ని విరమించుకోవాలని అఖిలపక్ష పార్టీ నాయకులు ప్రజాసంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తూ చేతకాని పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజాఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. 30వ తేదీన గాంధీ రోడ్డులోని ఏపీఎస్ డీసీఎల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో చిత్తూరు ప్రజలు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నాయకులు కే.మణి, కె.రమాదేవి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు ఎస్.విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి కె.విజయగౌరీ, నాయకులు కుమారి రహిత కవిత, రఘు బాలాజీ రావు పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం

91.87 శాతం పూర్తి: డీఆర్‌వో



పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌వో రాజశేఖర్, సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నివాసం ఎక్కడ ఉంటే అక్కడే ఓటరుగా ఉండాలని డిఆర్‌ఓ, యన్.రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశం హాల్‌లో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ జాబితా సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ నివాసం ఎక్కడ ఉంటే అక్కడే ఓటరుగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం 91.87 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఓటర్ల సంఖ్యను పెంచడంతో పాటుగా నకిలీ ఓటట్లను తొలిగించడం జరుగుతుందన్నారు. చనిపోయిన, మార్పు చేయబడిన ఓటర్లు, పునర్విమర్శ వ్యవధిలో బిఎల్‌ఏలు, బిఎల్‌ఓలతో సమన్వయం చేసుకోని పనిచేయాలన్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేసే మొత్తం వ్యవధిలో బిఎల్‌ఏలు 30కంటే ఎక్కువ దరఖాస్తులు, ఫారమ్‌లను ఫైల్ చేస్తే, క్రాస్ వెరిఫికేషన్ ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓ చేయడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 16 వరకు ఫార్మాట్ 1 నుండి 8 వరకు సప్లిమెంట్ల తయారీ, ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్, 1.1.2024 నాణ్యత కలిగిన ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నుంచి ఉదయ్ కుమార్, టిడిపి జనరల్ సెక్రటరీ కోదండ యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ నుంచి ఎస్.నాగరాజన్, కాంగ్రెస్ నుండి పరదేసి, జిల్లా కలెక్టరేట్ నుండి ఎలక్షన్ సిబ్బంది ఉమాపతి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులంటే అంత అలుసా..!

ప్రజాదృష్టి

స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీలపై దాడులు మాత్రం ఆగడం లేదు. తప్పు చేస్తే అందరికీ ఒకే రకమైన శిక్ష ఉండాలి. కానీ డబ్బులున్న వారికి ఒక న్యాయం -డబ్బులు లేని వారికి ఒక న్యాయం జరుగుతున్నది. జై భీమ్ సినిమా తరహా లాగా చిత్తూరు జిల్లా పూతలపట్టు పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసు పేరుతో ఎస్టీలపై కేసు పెట్టి అతి దారణంగా హింసించారు. మహిళలను లైంగికంగా వేధించారు. పూతలపట్టు ఎంఇఓ ఇంట్లో చోరీ జరిగిన కేసులో ఏడుగురు గిరిజనులను అరెస్టు చేశారు. అరెస్ట్ చేసిన వారిలో ఇద్దరు మగవారు, నలుగురు మహిళలు వున్నారు. వీరందరూ తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరికి చెందిన వారు. బాధితుల బంధువులు తమ వారిని చిత్తూరు జిల్లాలో పోలీసులు అరెస్టు చేశారని, వారిని ఏమి చేస్తారో అనే భయంతో క్రిష్ణగిరి సిపిఎంని ఆశ్రయించగా సిపిఎం బందం చిత్తూరు జిల్లా సిపిఎం నాయకుల సహాయంతో వారి ఆచూకీ కోసం చిత్తూరుకు వచ్చి పోలీసులను సంప్రదించారు. మొదట సిపిఎం బందానికి కూడా చిత్తూరు పోలీసులు వారి ఆచూకీ తెలుపలేదు. చిత్తూరు నగరంలో వున్న స్టేషన్‌లతో పాటు పక్క మండలాల స్టేషన్‌లోకి వెళ్ళి విచారించినా చెప్పలేదు. చివరికి జడ్జిని సంప్రదించి పోలీసులపై ఫిర్యాదు చేసి ఆచూకీ తెలుసుకోవడం జరిగింది.

అంతదారుణంగా వ్యవహరించారు పోలీసులు. తీరా పూతలపట్టు పోలీస్‌స్టేషన్‌లో ఉన్నారని, అక్కడ వెళ్ళగా పోలీసులు తీరు బాధాకరం. ఇలాంటి దొంగలకు మీరు మద్దతు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. అందర్నీ ఒకేలా చూడొద్దు... నిజంగా తప్పు చేసివుంటే చట్టప్రకారం శిక్షించాలని చెప్పారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి మిగిలిన ఐదుగురికి 41నోటీసులు ఇచ్చి వదిలారు. ఈక్రమంలో వారిని విచారించే సందర్భంగా మహిళలపై ఎస్ఐతో పాటు మరో నలుగురు కానిస్టేబుల్స్ లైంగికంగా వేధించారని బాగా కొట్టారని నొప్పులు తట్టుకోలేక క్రిష్ణగిరి ఆస్పత్రిలో అడ్మిషన్ అయ్యారు. డాక్టర్లు పరీక్షించి లైంగికంగా వేధింపులు జరిగినాయని నిర్ధారించారు. పోలీసులు మానవత్వంతో వ్యవహరించాలని ఉన్నతాధికారులు పదేపదే చెప్తున్నప్పటికీ కొంతమంది పోలీసుల తీరు మారడం లేదు.

పూతలపట్టు మండలంలో కోట్లాది రూపాయల దోపిడీ చేస్తున్న వారిని ఇష్టారాజ్యంగా వదిలేస్తున్నారు. మరి ఇలాంటి పేదలను మాత్రం అత్యంత దారుణంగా హింసించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ తమిళనాడు క్రిష్ణగిరిలోని చిత్తూరు కలెక్టరేట్ వద్ద సోమవారం రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాలని పలువురు కోరుతున్నారు.

-విజిఆర్

రైతులకు మెండైన సహకారం: మంత్రి రోజా

వైఎస్సార్ జలకళ బోర్లకు ఉచిత మోటార్ల పరికరాలు పంపిణీ



ప్రజాశక్తి- నగరి: ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు మెండైన సహకారం అందుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం తన నివాస కార్యాలయం వద్ద వైఎస్సార్ జలకళ లబ్దిదారులైన రైతులకు రూ.13.60లక్షల విలువచేసే విద్యుత్ మోటర్లు పరికరాలను ఆమె పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగలా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జలకళ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈపథకంతో మెట్ట భూముల్లో ఉచితంగా బోర్లు వేయడంతో పాటు ఉచితంగా మోటారు, పరికరాలు కూడా అందిస్తున్నారని అన్నారు. చిన్న, సన్నకారు రైతులకు జలకళ పథకం వరంగా మారిందన్నారు. ఒకప్పుడు వర్షాధారంపై సంవత్సరానికి ఒక పంట పండిస్తూ బోరు వేసుకుంటే మూడు పంటలు పండించవచ్చే అనుకునే పేద రైతులు జలకళ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. నియోజకవర్గంలో జలకళ పథకంలో ఉచిత బోర్లు వేసుకున్న రైతులు నగరి మండలం గుండ్రాజుకుప్పం గ్రామానికి చెందిన కె.నాగరాజు, తెరణి గ్రామానికి చెందిన ఎస్‌పి. పెరుమాల్, విఎన్ఆర్ పేట గ్రామానికి జి.నిశాంత్, విజయపురం మండలం జగన్నాధపురంకు చెందిన ధనంజయులు, టీ.దేశయ్య, విజయపురం గ్రామానికి చెందిన జి.మణిలకు విద్యుత్ మోటార్లు, ఇతర పరికరాలను అందించారు. డ్వామా ఏపిడి శోభన్ బాబు, ఇన్చార్జ్ చంద్రశేఖర్ ఎంపీపీ భార్గవి, వైస్‌ఎంపీపీ కన్నియప్ప, వైస్‌చైర్మన్ వెంకటరత్నం రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: రాజకీయాలకతీతంగా వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చినట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొత్తగా నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ క్లినిక్ భవనాలను శనివారం డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అలాగే గంగాధర మండలంలో వరత్తూరు, కాలేపల్లి, కుమ్మరపల్లి, బోడపూరు, సంసాపురం, దళవాయిపల్లి, ఒగ్గువారిపల్లి, కనికాపురం గ్రామాల్లో పర్యటించారు. రాఘవరెడ్డిపల్లిలో కొందరు గ్రామస్థులు రేషన్ బియ్యం వ్యాన్ రావడం లేదని డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు చేశారు. చిత్తూరు - తచ్చూరు హైవేకు మాభూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం రాలేదని కాళేపల్లికి చెందిన రైతులు జయరాం రెడ్డి, కన్నారెడ్డి విన్నవించారు. పై సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి తగని చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సిఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, మండల వైస్‌ఎంపీపీ హరిబాబు, వరత్తూరు, బుకాపట్నం సర్పంచులు నరసింహులు, మునిరాజారెడ్డి , ఎంపీటీసీ లక్ష్మీ, నేతలు నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, అయ్యప్పరెడ్డి, మేఘనాధరెడ్డి, రాజారెడ్డి, గుణరెడ్డి, వెంకట్ రెడ్డి, దాముశెట్టి, రాజేంద్ర నాయుడు, నవీన్‌నాయుడు, చంగ్రాయ శెట్టి, చిట్టిబాబు మొదలి, శ్రీబాబు, కేశవన్, లోకనాథరెడ్డి, బ్రహ్మతేజ, మణి, ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బనాధన్, విద్యుత్తు, పంచాయతీరాజ్ శాఖ డీఈలు జ్ఞానేశ్వర్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



నగరంలోని అన్ని కూడళ్లలో సుందరీకరణ పనులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని కూడళ్లలో సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని కొంగారెడ్డిపల్లి కెల్విన్‌స్కేల్ సర్కిల్ వద్ద జరుగుతున్న కూడలి సుందరీకరణ పనులను శనివారం ఉదయం కమిషనర్ పరిశీలించి మొక్కలను నాటారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కూడళ్లతోపాటు దుర్గానగర్ కాలనీ పరిధిలో దుర్గమ్మగుడి, తిమ్మారెడ్డి, వివేకానంద, మురకంబట్టు, కట్టమంచి, దర్గా కూడళ్లను సుందరీకరించే పనులు వేగంగా చేపట్టాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పచ్చదనం పెంచే చర్యల్లో భాగంగా నిర్దేశించిన ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తతంగా చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈ వెంకట ప్రసాద్, ఏఈ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



జగన్‌ది పేదల ప్రభుత్వం: పెద్దిరెడ్డి



సభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలో రెండవరోజు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకుంటూ ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కారమార్గాలు చూపారు. శనివారం గుడుపల్లి మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు గుడుపల్లి మండలంలో పల్లెబాట నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ జగన్ పాలన పోలిస్తే నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు. 2014 సంవత్సరంలో 600 హామీలు, 100 పేజీల మానిఫెస్టో ఇచ్చి ప్రజలను చంద్రబాబు మోసం చేస్తే... ఎన్ని కష్టాలు వచ్చిన ఇచ్చిన హామీల్లో 99.5 శాతం అమలు చేసిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, ఎవరు మాటపై నిలుస్తారనేది ప్రజలే బేరీజు వేసుకోవాలని అన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా... 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు అబద్దాల... హామీలు నమ్మకుండా జగన్మోహన్ వెంటే ఉండాలని మంత్రి ఈసందర్భంగా పేర్కొన్నారు. చంద్రబాబు కష్టపడి పైకి వచ్చాను అని చెప్పుకుంటున్నారని, చంద్రగిరిలో ఓడిపోయి, మామ కాళ్ళు పట్టుకుని కుప్పంలో ఎమ్మెల్యే గెలిపించి పిల్లని ఇచ్చిన మామకి వెన్నుపోటు పొడవడం కష్టపడి ఎదగడమా.. అని విమర్శించారు. అందుకే అతని సొంత నియోజకవర్గం కుప్పం మున్సిపాలిటీ ఎన్నికలో చిత్తు చిత్తుగ ఓడించారని, 2024లో ఎమ్మెల్సీగా ఉన్న భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ రెడ్డప్ప, జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ సుధీర్, జడ్పిటిసి కష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి గోపి, సర్పంచ్ చంద్రాయన్ పాల్గొన్నారు.

నాడు- నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి -సోమల: సదుం మండలంలో నాడు-నేడు అభివృద్ధి పనులు జరుగుతున్న పాఠశాలలను మండల తహశీల్దార్ చంద్రశేఖర్ శనివారం తనిఖీ చేసి, పనుల పురోగతిని సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం యాదమరి మండలంలో నాడు -నేడు పనులు చేపట్టిన పాఠశాలలోని గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మతిచెందిన సంఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ సదుం మండలంలోని పాఠశాలలను పరిశీలించి అలాంటి ప్రమాదకరమైన నీటి గుంటలు, గొయ్యిలు ఏమైనా ఉన్నాయా వాటిని వెంటనే పూడ్చి వేయడమో లేదా పనులు త్వరితగతిన పూర్తిచేయడమో చేయాలని పాఠశాల సిబ్బందికి, పాఠశాల కమిటీకి ఆదేశించారు. సచివాలయ సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రమాదకర సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చెరుకువారిపల్లి ఉన్నత పాఠశాలను, జోగివారిపల్లి, నల్లరాళ్లపల్లి, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలను తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్వో పురుషోత్తం, సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి నగరి దళితవాడలో ఎంతోకాలంగా ఉన్న రోడ్డు సమస్య పరిష్కారమైంది. దళితవాడలో మంత్రి ఆర్కేరోజా గడప గడపకు కార్యక్రమము నిర్వహించిన సమయంలో స్థానిక ప్రజలు రోడ్డు సమస్యను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆమె వెంటనే అధికారులతో రోడ్డు వేసే పనులపై చర్చించి వెంటనే ఆసమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు. దీంతో యుద్ధ ప్రాతిపదిక పరిపాలనా పరమైన పనులు పూర్తిచేసి నిధుల మంజూరు మంజూరు కావడంతో శనివారం సిమెంటు రోడ్డును నిర్మించారు. నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, కమిషనర్ వెంకట్రామిరెడ్డి పర్యవేక్షించారు. డీఈ నరేష్ బాబు, ఏఈలు రమేష్, నవీన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- యాదమరి:



బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు యాదమరి మండలశాఖ అధ్యక్షులు గుణశేఖరన్ అధ్యక్షతన చిత్తూరు ఎస్టియు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గురువారం దాసరాపల్లి పాఠశాల హెచ్ఎం వాసు పచ్చాపూరు, హెచ్ఎం జ్యోతి, పత్రపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం భువనేశ్వర్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు పాఠశాలల్లో విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్, రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు దేవరాజులు రెడ్డి, ఓబుల్ రెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- యాదమరి: ఒక చిన్నారి కూడా తప్పిపోకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దిగవ గుట్టకింద హరిజనవాడలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిహెచ్ఓ మాట్లాడుతూ మాతా శిశు మరణాలు జరగకుండా నిర్మూలించేందుకే గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధినిరోధక టీకాలు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 100శాతం వ్యాధి నిరోధక టీకాలు అర్హులైన చిన్నారులకు వేయాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దిల్షాద్, ఆశా కార్యకర్త అంజలి పాల్గొన్నారు.

కార్పొరేషన్‌తోనే ఎదుగుదల

రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్ రాజా

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: కార్పొరేషన్లతోనే కులాలు ఎదుగుదలని రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్ రాజా అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాల ఏకిరి కార్పొరేషన్ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్‌రాజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూతనంగా 53 కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసి అందులో పాల ఏకిరి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని, కార్పొరేషన్ వల్లనే కులాలు అభివద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం డైరెక్టర్లు రఘుపతి, కిరణ్, లడ్డు రమణ, సభాపతి, పరంధామ, రెడ్డప్ప, చలపతి, శ్రీలక్ష్మి, కుళ్లాయమ్మ, అరుణకుమారి, నిర్మలను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ నారే సోమశేఖర్, సింగల్ విండో అధ్యక్షులు దత్తురెడ్డి, ఎంపీటీసీ రవీంద్ర, సర్పంచ్ రాజా శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు మురళి రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, నాగేంద్ర, సుబ్బయ్య, మల్లికార్జున నాగేశ్వరరావు, దిలీప్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి- పలమనేరు: బాల్యవివాహాలు లేని పలమనేరుగా చూడాలని, ఐసిడిఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు, అంగన్వాడి టీచర్లు పూర్తిబాధ్యతతో విధులు సక్రమంగా చేపట్టాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రవిలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సబ్‌కోర్టులో అంగన్వాడి టీచర్లతో శనివారం బాల్యవివాహాల చట్టంపై న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జిలు మాట్లాడుతూ... పలమనేరు పరిసరప్రాంతాలలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అంగన్వాడీ టీచర్లు గ్రామగ్రామాలలో వారి విధులను కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాల లోపు వున్న బాలికలకు వివాహం జరుగుతుందన్న సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు, జిల్లా అడ్మినిస్ట్రేటర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. ఇప్పటికే కొలమాసనపల్లె, నీళ్ళకుంట గ్రామాలలో బాల్యవివాహాలు జరిగినట్లు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసిందన్నారు. తక్కువ వయస్సులో బాలికలకు వివాహాలు జరిపితే శారీరకంగా, ఆరోగ్యపరంగా రాబోయే రోజుల్లో అనారోగ్యానికి గురికావడం తప్పదన్నారు. ఎవరైతే బాల్యవివాహాన్ని చేస్తారో అలాంటివారికి జైలు శిక్షతో పాటు జరిమానాలు కూడా తప్పవన్నారు. అంగన్వాడీ అర్బన్ సూపర్ వైజర్ మాధవిలత, రూరల్ సూపర్ వైజర్ మెజ్మాతో పాటు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

'మహాదేవి కుటుంబానికి అండగా ఉంటాం'

ప్రజాశక్తి- పెద్దపంజాణి: కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలో దళిత మహిళ మాజీసర్పంచ్ మహాదేవి కుటుంబానికి అండగా ఉంటామని మండల మాలమహానాడు అధ్యక్షులు టిఎం.మంజునాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండలంలోని ప్రజాసంఘాలతో రామకుప్పం ఎస్సై క్రిష్ణయ్య దళితుల పట్ల వ్యవహరించిన తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత మహిళ మాజీ సర్పంచ్ మహాదేవిని కులం పేరుతో దూషించి అసభ్యకరంగా మాట్లాడి, ఎన్కౌంటర్ చేసి చంపేస్తా అన్న రామకుప్పం ఎస్సై కష్ణయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయపార్టీలు ఎస్ఐ తీరును ఖండించాలని డిమాండ్ చేశారు. ఎస్సై క్రిష్ణయ్య దళితుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ ఆసభ్య పదజాలం ఉపయోగిస్తూ మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐ పై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిప్పయ్య, సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప, వెంకటరమణ, తిరవలప్ప, బాబు నాయకులు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట

ఔట్ సోర్సింగ్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగర పాలక సంస్థలోని రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, వాటర్ సప్లై వంటి విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ శనివారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు రామూర్తి మాట్లాడుతూ ఏళ్ల తరబడీ పనిచేస్తున్నా ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. టైంస్కేల్, కనీస వేతనాలు కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ తీరును నిరశిస్తూ నినాదాలు చేశారు. జగన్ మోహ్మన్‌రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

'జగనన్న సురక్ష' కోసం సన్నద్ధంకండి : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ, క్షేత్రస్థాయి సర్వే అంశాలపై శనివారం మధ్యాహ్నం వార్డు కార్యదర్శులు, వాలంటీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో జులై1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపెయిన్ డే కార్యక్రమాల కోసం క్షేత్రస్థాయి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. కేటాయించిన క్లస్టర్ స్థాయిలో వాలంటీర్లు, వార్డు కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష పథకం గురించి వివరించి.. ప్రభుత్వ సర్వీసులు, ఏదైనా సర్టిఫికెట్లు కావాలా అనే విషయాలను 'జగనన్న సురక్ష యాప్'లో నమోదు చేయాలన్నారు. క్యాంపెయిన్‌డే కి ఏడు రోజులు ముందు నుంచి సర్వే యాప్ ఓపెన్ అవుతుందని, రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వేలో వచ్చిన వినుతుల మేరకు లబ్ధిదారుల నుంచి కావలసిన డాక్యుమెంట్లను తీసుకొని ఆన్లైన్లో నమోదు చేయాలని, వీటిని సంబంధిత శాఖలకు పంపాలన్నారు. క్యాంపెయిన్ డే రోజు నాటికి వినతులులు ఇచ్చిన ప్రతిఒక్కరికి సర్టిఫికెట్లు ఉచితంగా జారీ చేయాలన్నారు. క్యాంపెయిన్ డే నిర్వహించే రోజు సచివాలయాల పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. జులై 1వ తేదీ క్యాంపెయిన్ డే నిర్వహించనున్న 1, 7వ వార్డు కార్యదర్శులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సర్వే ఏవిధంగా చేయాలి, కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలను సీఎంఎం గోపి వివరించారు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

సేవే పరమావధిగా 'అమ్యాక్ట్స్'

జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- వికోట: ప్రార్థించే పెదాల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న.. అన్న నానుడిని నిజం చేస్తూ ఆమ్యాక్ట్స్ సేవే పరమావధిగా ముందుకెళ్తోందని జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 26వ వార్షికోత్సవం శనివారం వీకోటలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపులతోనే మహిళలు స్వయం సమద్ధి సాధించగలుగుతారని నమ్మి దాన్ని సహకారం చేసేందుకు సంఘాలు నెలకొల్పి పలు రాష్ట్రాల్లో తన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ అధినేత దశరథరెడ్డి సేవలను వారు కొనియాడారు. సేవలతో పాటు విద్యారంగానికి కూడా వారు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. సీఈవో దశరథిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంస్థ సభ్యుల పిల్లలు చదువులను ప్రోత్సహించేందుకు స్కాలర్షిప్లు అందిస్తున్నామని దీని ద్వారా ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తమకు ఎంతో గర్వకారంగా ఉందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 275 మంది విద్యార్థులకు రు.725820 ఉపకార వేతనాల కింద అందజేయడం గర్వకారంగా ఉందన్నారు. వీటితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు మందికి గోల్డ్ మెడల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పొదుపుసంఘ మహిళలకు ఆర్థిక సహాయం చేసేందుకు మెగా చెక్కును సమావేశంలో అందజేశారు. సంస్థ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌తో పాటు విరివిగా బంగారు నగలపై రుణాలు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. హైదరాబాద్ ఏపీ మాస్ సీఈవో సిఎస్.రెడ్డి, వీకోట ఎంఈఓ చంద్రశేఖర్, బైరెడ్డిపల్లి ఎంఈఓ సాయిలీల, కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మహిళలకు చెక్కును అందజేస్తున్న జడ్పీ ఛైర్మన్, సంస్థ సీఈవో

లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా పనిచేయండి

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



ప్రజాశక్తి- రామకుప్పం: రానున్న శాసనసభ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కషిచేయాలని శాసనమండలి సభ్యుడు, కుప్పం సమన్వయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ఏరియా, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు, పార్టీ ముఖ్యనేతలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద విధానాల వల్ల ప్రజానీకం దిక్కుతోచని స్థితికి చేరుకున్నారన్నారు. రోజురోజుకు వైసిపి శ్రేణులు దోచుకోవడం... దాచుకోవడం, అరాచకాలు తప్ప ప్రజలకు చేసిన అభివద్ధి ఏమీ లేదని అన్నారు. పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా కషిచేసి వైసిపి వైఫల్యాలను.. అరాచక పాలనను ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి కషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునుస్వామి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద రెడ్డి, నర్సింహులు, చిన్నికష్ణ, సీతాపతి, పత్ర నారాయణ, గంటలప్ప గౌడు, రామమూర్తి, రామకష్ణ, రమేష్, మహమ్మద్ రఫీ, జయశంకర్, మనోహర్ పాల్గొన్నారు.

నో పార్కింగ్ బోర్డుల వితరణ

ప్రజాశక్తి- పలమనేరు

పట్టణంలోని సాయిరామ్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషనన్‌కు నోపార్కింగ్ బోర్డులను వితరణగా సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ యుగంధర్ చేతుల మీదుగా నోపార్కింగ్ బోర్డులను ప్రారంభించారు. యుగంధర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన వీధులైన జవిళివీధి, బజారు వీధుల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీగా వుండడాన్ని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ తన దష్టికి తీసుకురావడంతో వన్‌సైడ్ పార్కింగ్ బోర్డులు 19లను తానే సొంతంగా తయారు చేసి ప్రజల సౌకర్యార్థం వితరణగా అందజేశామన్నారు. సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ సాయిరామ్ మల్టీ స్పెషాలిటీ వైద్యులు యుగంధర్ సహకారంతో వన్సైడ్ పార్కింగ్ బోర్డులను వితరణగా అందజేశారని, వీటిని ఎక్కడైతే ట్రాఫిక్ రద్దీగా వుందో అలాంటి చోట వీటిని ఏర్పాటు చేసి వాహనదారులకు, పాదాచారులకు వెళ్ళివచ్చేందుకు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. సోమవారం నుండి ఆదివారం వరకు వన్సైడ్ పార్కింగ్ ఇకపై చేపట్టనున్నామని, వీటి నిమిత్తం దుకాణదారులు సహకరించాలన్నారు. నోపార్కింగ్ బోర్డులను వితరణగా అందజేసిన వైద్యులు యుగంధర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నోపార్కింగ్ బోర్డులను ప్రారంభిస్తున్న డాక్టర్ యుగంధర్

సంక్షిప్త వార్తలు

భక్తులకు అన్నదానం

కార్వేటినగరం కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో హిమభరత్ తన 11వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సురేష్ కుమార్ మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకొని తమ దాతత్వాన్ని చాటుకోవాలని కోరారు. టీటీడీ వారు ప్రారంభించిన అన్నదాన కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్ఐ, కానిస్టేబుళ్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

చిత్తూరుఅర్బన్: తమిళనాడుకు చెందిన గిరిజనులను చిత్రహింసలకు గురిచేసిన పూతలపట్టు ఎస్ఐ, పోలీస్ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, తమిళనాడు గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వికెసి పార్టీ నాయకులు గణపతి తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికెసి పార్టీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడారు. పూతలపట్టు పోలీసులు తమిళనాడు గిరిజనుల పట్ల అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. పోలీసులు తీరును నిశిస్తూ చేపడుతున్న ధర్నా కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు, దళిత, గిరిజనులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దొరస్వామి, వినోద్ కుమార్, కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

వెంకటరమణారెడ్డిని

పరామర్శించిన అమర్నాథరెడ్డి

పెద్దపంజాణి: మండలంలోని తుర్లపల్లి పంచాయతీ మల్లసముద్రం గ్రామంలో మాజీ వ్యక్తిగత కార్యదర్శి వెంకట రమణారెడ్డి భార్య శుక్రవారం మరణించిన అంత్యక్రియలు నిర్వహించిన విషయం విధితమే. అమర్నాథ్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో అంత్యక్రియలకు హాజరుకాలేక శనివారం ఆయన కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మండల టిడిపి అధ్యక్షులు ఆనంద్ కుమార్, రోజా కష్ణారెడ్డి, చలపతి తదితరు టిడిపి నాయకులు ఉన్నారు.

శిక్షణ కార్యక్రమం ముగింపు

కార్వేటినగరం: విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు విద్యాభ్యాసన చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ అన్నారు. శనివారం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహించిన టిఎఆర్ఎల్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎంఈవో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడారు. విద్యార్థుల్లో రోజురోజుకి విద్యాసామర్థ్యం పెరిగే విధంగా ప్రయోగాత్మకంగా విద్యాబోధనలు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం 1వ తరగతి నుంచి నూతంగా ప్రవేశ పెట్టిన ఆంగ్ల మాధ్యమాన్ని మరింత సులభ పద్ధతిలో పిల్లలకు అభ్యసించాలని సూచించారు. అనంతరం అదనపు మండల విద్యాశాఖ అధికారి మనోజకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో విషయ నిపుణులు కరణం గిరిబాబు, రఘురామకష్ణ, నరేష్, సర్దార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరమశివునికి బంగారం

విభూది పట్టీలు, కన్నులు బహూకరణ

చౌడేపల్లి: స్థానిక శ్రీఅభీష్టత మత్యుంజయశ్వర స్వామికి బంగారం విభూది పట్టీలు, కన్నులు దాతలు శనివారం బహుకరించారు. స్థానిక ఆలయంలో ప్రధాన అర్చకులు మహేశ్వర్ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన కడియాల మునెమ్మ రూ.1.15లక్షల విలువ చేసే బంగారం విభూది పట్టీలు, కన్నులు విరాళంగా అందించారు. దాతలకు స్వామివారికి పవిత్ర తీర్థాలు అందించి దర్శన భాగ్యం కల్పించారు. టెంపుల్ ఈవో కరుణాకరన్, సిబ్బంది హరిరమణ, తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రస్వామికి అభిషేకాలు

బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామంలో వెలసిన శ్రీ రాఘవేంద్రస్వామి వారికి శనివారం అర్చకులు రామేశాచారులు స్వామివారికి అభిషేకాలు జరిపి, సుగంధ పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం తీర్థం, ప్రసాదాలు అందజేశారు.

ద్రౌపదీ ధర్మరాజులస్వామిల ఊరేగింపు

కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ ధర్మరాజులస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. వడ్డెర కులస్తులు ఉభయదారులుగా వ్యవహరించి అమ్మవారికి సారెను సమర్పించారు. రాత్రి అర్చకులు అమ్మవారిని పట్టువస్త్ర సుగంధ భరిత పుష్పాలు, స్వర్ణాదరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో బాజాభజంత్రీల నడుమ బాణాసంచులు పేల్చి వైభవంగా ఊరేగించారు. అదే విధంగా స్థానికులు దేవారెడ్డి లలిత దంపతులు అమ్మవారికి రూ.10వేలు విలువ చేసే బంగారు ఆభరణాన్ని ఆలయ అధ్యక్షులుకి అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పోకల సోమనాథ్, కమిటీ సభ్యులు హరిబాబు, శివప్రకాష్ బాబురెడ్డి, క్రిష్ణయ్య, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు గోపాల్, నాగమణి దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. రఘు, సుందరేష్, ఆనందరావు, మధుసూధన్, శ్రీనివాసమూర్తి, రాజేష్ పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

డీఈవోకు వినతి

చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని పాఠశాల హాస్టల్స్‌ను వెంటనే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న విద్యార్థుల నుండి వేలకువేల ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం డీఈవోకి వినతిపత్రం అందజేశారు. కార్పొరేట్ కళాశాలలో పాఠశాలల్లో ఈ ఫీజులు దోపిడీ అరికట్టాలని, ఫీజు రెగ్యులేషన్ చట్టాన్ని అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే లేనియెడల జిల్లావ్యాప్తంగా ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు. నాయకులు హేమంత్ రెడ్డి, రోహిత్, పూర్ణచంద్ర, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రైతుల సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే



ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కషిచేస్తూ రైతుల పక్షపాతిగా రైతుల సంక్షేమానికి విశేషంగా కషి చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. శనివారం చలమంగళం సచివాలయం పరిధిలోని గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులతో కలిసి రూ.21.8లక్షలతో నిర్మించిన వైస్సార్ రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రభుత్వ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, జడ్పిటిసి సుష్మ కీర్తి, మండల కన్వీనర్ బాగారెడ్డి, మాజీ సింగల్ విండో ఛైర్మన్ శంకరప్ప, మండల సచివాలయాల కన్వీనర్ పద్మనాథ్, స్థానిక సర్పంచ్ ఫజీల లతీఫ్ జిల్లా వైఎస్ఆర్‌సీపీ నాయకులు తమ్మిరెడ్డి సన్నపురెడ్డి, సర్పంచులు రమేష్‌బాబు, అమర్నాథ్‌రెడ్డి, జాఫర్, చంద్రశేఖర్ ఎంపీటీసీలు గురుమూర్తి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి- నగరి

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. శనివారం పారిశుధ్య నిర్వహణలో భాగంగా శానిటరీ అధికారులు సిద్ధం చేసిన ఆటోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు వాహనాలు చెత్తసేకరణ నిమిత్తం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇరుకు సందుల్లో వెళ్లి చెత్తసేకరించేందుకు గాను ఆటోను సిద్ధం చేశామన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కనుక నివాశితులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటివద్దే బుట్టల్లో సేకరించి మున్సిపల్ వాహనాల్లో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాలన్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, డీఈ నరేష్, ఏఈ రమేష్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం పాల్గొన్నారు.

చదువుల తల్లికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి- కుప్పం:



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మురుగేష్ కుమార్తె పూజ ఇంటర్ మొదటి సంవత్సరంలో మంచి మార్కులు తీసుకోవడంతో కుప్పం నియోజకవర్గం దళిత తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నన్ చదువుల తల్లికి ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా పూజ చదువులకు ఎలాంటి ఆర్థిక సహాయం కావాలన్న తన వంతు సహాయం అందిస్తానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చి విద్యార్థిని అభినందించారు. ఆయన వెంట సురేష్ తదితరులు ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

ప్రజాశక్తి- నగరి: సమాన పనికి సమాన వేతనం కల్పించాలని మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ వర్కర్ల ట్రేడ్ యూనియన్ వారు నిరసన వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లను వ్యక్తపరుస్తూ నినాధాలు చేశారు. సమాన పనికి సమానవేతం అందించాలని, టైంస్కేల్ వర్తింపజేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- సోమల:



మండలంలోని వల్లిగట్ల పంచాయతీ కూకటివారిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 25మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కదిరప్ప యాదవ్, సరస్వతీ దంపతుల కుమార్తె యోషిత పుట్టినరోజు సందర్భంగా రూ.6వేలు విలువచేసే విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. చిన్నారి యోషిత చేతుల మీదుగా రైటింగ్ ప్యాడ్, పలక, బలపాలు, పెన్సిల్, ఎరేజర్, నోట్‌బుక్స్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు దామోదరం, పాఠశాల ఛైర్మన్ నరసింహులు, దాతలు నరసింహులు, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.